# భారత ఆర్థిక వ్యవస్థ

1. అధిక జనాభా ఉన్న రాష్ట్రాలను వాటి వరుసక్రమంలో గుర్తించండి.

ఎ) యూపీ, పశ్చిమ్ బంగ, బిహార్, మహారాష్ట్ర

బి) యూపీ, మహారాష్ట్ర, బిహార్, పశ్చిమ్ బంగ

సి) యూపీ, బిహార్, మహారాష్ట్ర, పశ్చిమ్ బంగ

డి) యూపీ, మహారాష్ట్ర, పశ్చిమ్ బంగ, బిహార్

2. కిందివాటిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న జనాభా శాతాలను వరుసగా గుర్తించండి.

ఎ) 69, 31 బి) 61, 39 సి) 59, 41 డి) 71, 29

3. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో పనిచేస్తున్న మొత్తం వ్యక్తుల సంఖ్య ఎంత? (మిలియన్లలో)

ఎ) 40.71 బి) 48.17 సి) 44.6 డి) 42.4

4. సామాజిక, ఆర్థిక, కుల గణన - 2011 ప్రకారం కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) మొత్తం దేశంలోని 243.95 మిలియన్ల కుటుంబాలలో 179.16 మిలియన్ కుటుంబాలు గ్రామీణ కుటుంబాలే.

బి) గ్రామీణ కుటుంబాలలో 30.1 శాతం కుటుంబాలకు వ్యవసాయం ప్రధాన ఆదాయ వనరు.

సి) 56.25 శాతం గ్రామీణ కుటుంబాలకు సొంత వ్యవసాయ భూమి ఉంది.

డి) 25 శాతం గ్రామీణ కుటుంబాలకు ఇప్పటికీ టెలిఫోన్ సౌకర్యం లేదు.

5. జాతీయ జనాభా సంఘం సాంకేతిక కమిటీ 2026 నాటికి భారతదేశ జనాభా ఎంతకు చేరుకుంటుందని అంచనా వేసింది?

ఎ) 135 కోట్లు బి) 140 కోట్లు సి) 145 కోట్లు డి) 150 కోట్లు

6. 2011 మత జనాభా గణన ప్రకారం అధిక స్త్రీ పురుష నిష్పత్తి (1023) ఉన్న మతం ఏది?

ఎ) హిందూ బి) ముస్లిం సి) క్రిస్టియన్ డి) సిక్కు

7. 2001-11 మధ్య కాలంలో జనాభావృద్ధి అధికంగా ఉన్న మతాలను అవరోహణ క్రమంలో పేర్కొనండి.

ఎ) హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు

బి) హిందూ, ముస్లిం, సిక్కు, క్రిస్టియన్

సి) ముస్లిం, హిందూ, క్రిస్టియన్, సిక్కు

డి) ముస్లిం, హిందూ, సిక్కు, క్రిస్టియన్

8. మత జనగణన 2011 ప్రకారం కిందివాటిలో సరైనది ఏది?

ఎ) దేశ జనాభాలో హిందూ మతస్థులు 69.8 శాతం

బి) బౌద్ధ మతస్థుల కంటే జైన మతస్థుల జనాభా అధికం

సి) ముస్లింల కంటే క్రిస్టియన్ మతస్థుల జనాభా వృద్ధిరేటు ఎక్కువ

డి) 2001-11 మధ్య ఏ మతాన్నీ పేర్కొననివారు 314.3 శాతం పెరిగారు.

9. మత జనగణన 2011 ప్రకారం ముస్లిం మతస్థులకు సంబంధించి కిందివాటిలో సరైనవి ఏవి?

1) 2001-11 లో ముస్లిం జనాభా వృద్ధిరేటు 24.6 శాతం.

2) ముస్లింలలో స్త్రీ, పురుష నిష్పత్తి 951.

3) అత్యధిక ముస్లిం జనాభా శాతం ఉన్న రాష్ట్రం అసోం.

4) దేశ జనాభాలో ముస్లిం జనాభా 14.2 శాతం.

ఎ) 1, 2, 3 బి) 1, 3, 4 సి) 2, 3, 4 డి) పైవన్నీ

**10.** శిశు మరణాల రేటుకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) 2013 లో దేశంలో శిశు మరణాల రేటు 40

బి) అతి తక్కువ శిశు మరణాల రేటు ఉన్న రాష్ట్రాలు - గోవా, మణిపూర్

సి) అతి ఎక్కువ శిశు మరణాల రేటు ఉన్న రాష్ట్రం - మధ్యప్రదేశ్

డి) శిశు మరణాల రేటులో క్షీణత (2010-11 మధ్యకాలంలో) గ్రామీణ ప్రాంతంలో తక్కువగా, పట్టణ ప్రాంతంలో ఎక్కువగా ఉంది.

**11.** రంగరాజన్ కమిటీ అంచనా ప్రకారం కిందివాటిలో సరైనవి ఏవి?

1) పేదరిక స్థాయి అంచనాకు ఒకరోజు కనీస వ్యయాన్ని గ్రామీణ ప్రాంతాలలో రూ. 32 గా, పట్టణ ప్రాంతాలలో రూ. 47 గా నిర్ధారించారు.

2) 2011-12 నాటికి దేశంలో పేదల సంఖ్య 363 మిలియన్లు.

3) దేశ జనాభాలో 29.5 శాతం పేదరిక రేఖకు దిగువన ఉన్నారు.

4) పేదరిక శాతం గ్రామీణ ప్రాంతాలలో కంటే పట్టణ ప్రాంతాలలో ఎక్కువగా ఉంది.

ఎ) 1, 2 బి) 2, 3, 4 సి) 1, 2, 3 డి) పైవన్నీ

**12.** తెందుల్కర్ కమిటీ అంచనా ప్రకారం 2011-12 నాటికి దేశంలో పేదరిక స్థాయి ఎంత?

ఎ) 37.2 శాతం బి) 21.9 శాతం సి) 25.7 శాతం డి) 41.8 శాతం

**13.** NSSO- జాతీయ నమూనా సర్వే సంస్థ 69 వ నివేదిక ప్రకారం 2012 నాటికి పట్టణ మురికివాడల్లో నివసిస్తున్న జనాభా ఎంత?

ఎ) 8.8 మిలియన్ కుటుంబాలు బి) 6.6 మిలియన్ కుటుంబాలు

సి) 5.5 మిలియన్ కుటుంబాలు డి) 7.7 మిలియన్ కుటుంబాలు

**14.** NSSO ప్రకారం 'మురికివాడ' నిర్వచనం పరిధిలోకి వచ్చే పరిస్థితులు ఏవి?

1) కిక్కిరిసిన జనాభా 2) పారిశుద్ధ్యం, ఆరోగ్య సౌకర్యాలు లేకపోవడం

3) తాగునీటి సౌకర్యం లేకపోవడం 4) నాణ్యమైన (పక్కా) గృహ వసతి లేకపోవడం

ఎ) 1, 2, 3 బి) 1, 3 సి) 2, 4 డి) పైవన్నీ

**15.** NSSO 2012 అంచనాల ప్రకారం దేశంలో పట్టణ మురికివాడలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?

ఎ) మహారాష్ట్ర బి) పశ్చిమ్ బంగ సి) మధ్యప్రదేశ్ డి) తమిళనాడు

**16.** NSSO రుణగ్రస్తతపై చేసిన సర్వేలోని అంశాలలో కిందివాటిలో సరైనవి ఏవి?

1) 2012 నాటికి దేశంలో గ్రామీణ ప్రాంతాలలో 31 శాతం, పట్టణ ప్రాంతాలలో 22 శాతం కుటుంబాలు రుణగ్రస్తతలో ఉన్నాయి.

2) 2002 నాటి రుణగ్రస్తత స్థాయితో పోలిస్తే 2012 నాటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రెండింటిలోనూ రుణగ్రస్తత పెరిగింది.

3) అత్యధిక గ్రామీణ రుణగ్రస్తత ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ (ఉమ్మడి) మొదటి స్థానంలో ఉంది.

ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 3 డి) పైవన్నీ

**17.** వివిధ సంవత్సరాలలో వ్యవసాయ, అనుబంధ రంగాలలో సాధించిన వృద్ధి రేటును జతపరచండి.

i) 2012-13 a) 1.2 శాతం

ii) 2013-14 b) 3.7 శాతం

iii) 2014-15 c) 1.1 శాతం

ఎ) i-a, ii-b, iii-c　　బి) i-a, ii-c, iii-b

సి) i-b, ii-a, iii-c　　డి) i-b, ii-c, iii-a

**18.** భారత వ్యవసాయ రంగానికి సంబంధించి కిందివాటిలో సరైనవి ఏవి?

1) 2014-15 నాటికి జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 17.4 శాతం.

2) దేశశ్రామిక శక్తిలో 54.6 శాతం మందికి ఉపాధి కల్పిస్తుంది.

3) ప్రపంచ వ్యాపారంలో భారత వ్యవసాయ ఎగుమతుల వాటా 2.46 శాతం, దిగుమతుల వాటా 1.46 శాతం.

ఎ) 1, 2　　బి) 2, 3　　సి) 1, 3　　డి) పైవన్నీ

**19.** 2015-16 లో దేశంలో పంటల ఉత్పత్తికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) ఆహార ధాన్యాల ఉత్పత్తి 253.16 మిలియన్ టన్నులు

బి) నూనె గింజల ఉత్పత్తి 26.34 మిలియన్ టన్నులు

సి) పత్తి ఉత్పత్తి 360.9 మిలియన్ బేళ్లు

డి) చెరకు ఉత్పత్తి 346.39 మిలియన్ టన్నులు

**20.** 2015-16 లో దేశంలో వివిధ రకాల ఆహార ధాన్యాలు, ఉత్పత్తి అయిన మొత్తాన్ని సరిగా జతపరచండి.

i) వరి　　a) 17.33 మిలియన్ టన్నులు

ii) గోధుమ　　b) 21.00 మిలియన్ టన్నులు

iii) మొక్కజొన్న　　c) 93.82 మిలియన్ టన్నులు

iv) పప్పుధాన్యాలు　　d) 103.61 మిలియన్ టన్నులు

ఎ) i-a, ii-b, iii-d, iv-c　　బి) i-b, ii-a, iii-c, iv-d

సి) i-c, ii-d, iii-a, iv-b　　డి) i-d, ii-c, iii-b, iv-a

**21.** 2015-16 కాలానికి వివిధ పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధరలను (క్వింటాలు ఒక్కింటికి) సరిగా జతపరచండి.

i) గోధుమ　　a) రూ. 1,525

ii) వరి　　b) రూ. 1,410

iii) మొక్కజొన్న　　c) రూ. 1,325

iv) పత్తి (పొడుగు పింజ)　　d) రూ. 4,100

ఎ) i-b, ii-a, iii-c, iv-d　　బి) i-c, ii-b, iii-a, iv-d

సి) i-a, ii-b, iii-c, iv-d　　డి) i-d, ii-c, iii-b, iv-a

**22.** వ్యవసాయ వ్యయ, ధరల కమిషన్ కింది అంశాల్లో వేటి ఆధారంగా కనీస మద్దతు ధరలను నిర్ణయిస్తుంది?

1) ఉత్పత్తి వ్యయం

2) మొత్తం డిమాండ్ - సప్లయ్

3) జాతీయ, అంతర్జాతీయ ధరలు

4) భూమి, నీరులాంటి ఉత్పత్తి వనరుల హేతుబద్ధ వినియోగం

ఎ) 1, 2, 3　　బి) 2, 3, 4　　సి) 1, 2　　డి) పైవన్నీ

**23.** వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి Evergreen Revolution చేపట్టాలని పిలుపునిచ్చింది ఎవరు?

ఎ) ప్రధానమంత్రి నరేంద్ర మోది　　బి) రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ

సి) గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్　　డి) ఎం.ఎస్. స్వామినాథన్

**24.** కిందివాటిలో సరైన వాటిని గుర్తించండి.

1) లాభసాటి వ్యవసాయం చేయడానికి ఒక కుటుంబానికి తప్పనిసరిగా కావాల్సిన భూ విస్తీర్ణాన్ని 'ఆర్థిక కమతం' అంటారు.

2) 'నాగలి' ప్రాతిపదికన సక్రమంగా వ్యవసాయం చేయడానికి ఒక కుటుంబానికి కావాల్సిన భూ విస్తీర్ణాన్ని 'కుటుంబ కమతం' అంటారు.

3) ఒక కుటుంబానికి తప్పనిసరిగా ఉండాల్సిన గరిష్ఠ భూ విస్తీర్ణాన్ని 'అభిలషణీయ కమతం' అంటారు.

ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే సి) 3 మాత్రమే డి) అన్నీ సరైనవే

**25.** చేపల ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ ఎన్నో స్థానంలో ఉంది?

ఎ) మొదటి స్థానం బి) మూడోస్థానం సి) ఆరోస్థానం డి) పదోస్థానం

**26.** ప్రపంచ పశుసంపదలో వివిధ పశువుల విషయంలో భారతదేశం స్థానాన్ని సరిగా జతపరచండి.

i) మేకలు a) రెండోస్థానం

ii) గొర్రెలు b) మూడోస్థానం

iii) బాతులు c) నాలుగోస్థానం

iv) కోళ్లు d) అయిదోస్థానం

ఎ) i-a, ii-b, iii-c, iv-d బి) i-b, ii-c, iii-d, iv-a

సి) i-c, ii-d, iii-a, iv-b డి) i-d, ii-a, iii-b, iv-c

**27.** ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY) కు సంబంధించి కిందివాటిలో సరైనవి ఏవి?

1) PMFBY ను 2016 ఖరీఫ్ సీజన్ నుంచి అమలు చేయనున్నారు.

2) జాతీయ వ్యవసాయ బీమా పథకం (NAIS), సవరించిన NAIS పథకాల స్థానంలో PMFBY ను ప్రవేశపెట్టనున్నారు.

3) PMFBY కింద ఆహారధాన్యాలు, నూనెగింజలకు 2 శాతం; ఉద్యాన పంటలకు 5 శాతం బీమా ప్రీమియంగా నిర్ధారించారు.

4) PMFBY కింద రూ. 9,500 కోట్లు వ్యయం చేయనున్నారు.

ఎ) 1, 2 బి) 2, 3, 4 సి) 3, 4 డి) పైవన్నీ

**28.** భారత ప్రభుత్వం దీర్ఘకాలిక గ్రామీణ పరపతి నిధి (LTRCF) కింద 2015-16 లో ఎంత మొత్తాన్ని నాబార్డు ఆధ్వర్యంలో ఉంచనుంది?

ఎ) రూ. 15,000 కోట్లు బి) రూ. 20,000 కోట్లు

సి) రూ. 25,000 కోట్లు డి) రూ. 30,000 కోట్లు

**29.** 2014-15 లో వ్యవసాయ పరపతిని అందించిన వివిధ ఏజెన్సీలు, అవి అందించిన పరపతి శాతాన్ని సరిగా జతపరచండి.

i) సహకార బ్యాంకులు a) 71.34 శాతం

ii) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు b) 16.47 శాతం

iii) వాణిజ్య బ్యాంకులు c) 12.19 శాతం

ఎ) i-a, ii-b, iii-c బి) i-c, ii-b, iii-a

సి) i-c, ii-a, iii-b డి) i-b, ii-c, iii-a

**30.** కిందివాటిలో ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (PMKSY) లక్ష్యాలు ఏవి?

1) సాగునీరు అందించడానికి పెట్టుబడులను పెంచడం.

2) నీటి పారుదల ఉన్న వ్యవసాయ భూమి విస్తీర్ణం పెంచడం.

3) నీటి పారుదలలో నీటి వృథాను అరికట్టడం.

4) పొదుపుగా నీటిని ఉపయోగించడానికి సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడం.

ఎ) 1, 2, 3 బి) 2, 3 సి) 1, 4 డి) పైవన్నీ

**31.** భారతదేశంలో ప్రయివేటు రంగంలో అత్యధికంగా ఉపాధి కల్పిస్తున్న రంగమేది? *జవాబు: డి*

ఎ) సాఫ్ట్‌వేర్ బి) రవాణా సి) బీడీల తయారీ డి) వ్యవసాయం

**32.** భారతదేశం మొత్తం విస్తీర్ణంలో అడవులు, చెట్ల శాతం ఎంత? *జవాబు: ఎ*

ఎ) 24.16 బి) 21.34 సి) 19.36 డి) 33.3

**33.** భారతదేశంలో అత్యధిక అటవీ విస్తీర్ణ శాతం ఉన్న రాష్ట్రం ఏది? *జవాబు: బి*

ఎ) మధ్యప్రదేశ్ బి) మిజోరం సి) ఛత్తీస్‌గఢ్ డి) అసోం

## జవాబులు

**1-బి; 2-ఎ; 3-బి; 4-సి; 5-బి; 6-సి; 7-సి; 8-డి; 9-డి; 10-డి; 11-సి; 12-బి; 13-ఎ; 14-డి; 15-ఎ; 16-డి; 17-ఎ; 18-డి; 19-సి; 20-డి; 21-సి; 22-డి; 23-డి; 24-డి; 25-సి; 26-ఎ; 27-డి; 28-ఎ; 29-డి; 30-డి; 31-డి; 32-ఎ; 33-బి.**

*- డా॥ ఆడెపు వెంకటరమణ*

www.eenadupratibha.net
www.eenadupratibha.net